# కాకి - కడవ



పిల్లలూ ఇప్పుడు మనం, బుద్ధిని ఉపయోగించి సాధించలేము అనుకున్న దానిని సాధించి చూపించిన కాకి కథ చదువుకుందాము.

అనగనగా ఒక ఊర్లో ఒక కాకుల గుంపు ఉండేది. ఒక రోజు తిరిగి తిరిగి అలిసిపోయిన కాకులకి బాగా దాహం వేస్తూండగా ఒక పెద్ద మంచి నీళ్ళ కూజా కనపడింది. కాని దానిలో చాలా కొన్ని నీళ్ళే ఉన్నాయి, అవి కూడా ఎక్కడో కూజా కిందకి ఉన్నాయి. మరి కాకులకి ఏమో బాగా దాహం వేస్తోంది. ఎలా ఇప్పుడు ?

అలా చాలా సేపు విశ్వప్రయత్నం చేసాక విసుగు వచ్చి అన్ని కాకులు, ఇక ఇక్కడ లాభం లేదు, వేరే చోట వెతుక్కుందాము అని అక్కడి నుంచి వెళ్ళిపోయాయి. కాని ఒక తెలివి గల కాకి అక్కడే ఉండి కొంచెం సేపు ఆలోచిస్తూ చుట్టూ చూసింది. అప్పుడు దానికి దగ్గరలో ఒక గులక రాళ్ళ గుట్ట కనపడింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

వెంటనే మన కాకి బావకి ఒక ఉపాయం తట్టింది. అలా ఆ రాళ్ళ గుట్ట దగ్గరికి వెళ్ళి, ఒక్కొక్క రాయిని నోట్లో కరుచుకుని వచ్చి ఆ మంచి నీళ్ళ కూజాలో వెయ్యటం మొదలు పెట్టింది. అలా ఓపికగా చాలా రాళ్ళు వేసేటప్పటికి కూజాలో ఉన్న నీళ్ళు నెమ్మదిగా పైకి వచ్చాయి. అప్పుడు ఆ చల్లని నీళ్ళు తాగి తన దాహం తీర్చుకుంది అన్న మాట.

**చూసారా పిల్లలూ , తెలివి కల వాడికి అసాధ్యమయినది ఉండదు. కూర్చుని ఆలోచిస్తే ఎంతటి క్లిష్టమయిన పనికి గాని, ప్రశ్నకి గాని ఒక సుళువయిన ఉపాయం , జవాబు ఉంటుంది అన్న మాట.**

Keywords: Telugu Sahityam, Telugu lo chinna pillala kathalu, bala sahityam, kaki kadava katha, kaki gulaka rAllu katha , kaki upayam, neeti kathalu, telugu lo bala sahityam

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com